నేటి దినపత్రిక సూర్య
18వ వసంతంలోకి..
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 11 సెప్టెంబరు 2024
పేజీలు 8

## వరద బాధితులకు విద్యుత్తు ఉద్యోగుల భారీ విరాళం




3 లో...

# చివరి భూములకు నీరందించడమే లక్ష్యం

### అన్నదాతల అభ్యర్థనతో స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

### వారం రోజుల్లో ఆర్‌బి ఛానల్ కాలువ పూడికతీత - హర్షం వ్యక్తం చేసిన ఆయకట్టు రైతులు



పూడిక తీయక ముందు..



పూడిక తీసిన తర్వాత...

పర్చూరు, మేజర్‌న్యూస్: చివరి భూములకు నీరు రాకపోవడంతో గత ఐదేళ్లుగా పంట భూములన్నీ బీడుగా మారాయని... వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని కాలువ మరమ్మ తులు (పూడిక) తీయించాలని సంతరావూరు, కడవకుదురు గ్రామాల రైతులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కోరారు. సంతరావురు లాకుల నుంచి కడవకుదురు వరకు ఉన్న రాజుబంగారు పాలెం కాలువ (ఆర్బి ఛానల్)లో ఐదేళ్లుగా గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు, పేరుకపోయా యని వివరించారు. కాలువ అడుగు భాగంలో ఉన్న ఇసుకమేటలు వేయడంతో చివర భూములకు నీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు పండే భూములు సైతం నీరు లేక బీటలు వారుతున్నాయని చెప్పారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి జలవనుల శాఖ అధికారులతో మాట్లాడి కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ నిధులతో రూ. 5 లక్షలతో ఆర్‌బి చానల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు, ఇసుక మేటలను తొలగించి చివరి భూములకు సైతం నీరు పారేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించారు. దీంతో చివరి భూములకు సైతం కాలువలో నీరు కలకల లాడింది. రైతులు సమస్యను ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ఆగమేఘాల మీద పనులు మొదలుపెట్టించారు. వారం రోజుల్లోనే ఏడు కిలోమీటర్ల మేర ఆర్‌బి చానల్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. రైతు సమస్యలు తెలిసిన రైతు బాంధవుడుగా ఎమ్మెల్యే ఏలూరి సమస్యను తక్షణమే పరిష్కరించాలని రైతుల ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఏలూరికి కృషితో వెయ్యి ఎకరాలు భూమి సాగులోకి వస్తుందని రైతులు పేర్కొన్నారు.



## వరద ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మంగళవారం విజయవాడలో వరద ముంపునకు గురైన 5వ డివిజన్‌లో పర్యటించారు. స్థానిక నాయకులతో కలిసి పర్యటించి పరిస్థితి పరిశీలించారు. డివిజన్‌లో జరుగుతున్న ఇళ్ల క్లీనింగ్ గురించి బాధితులకు అందజేస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ మరో రెండు రోజులు మీకు అందుబాటులో వుంటానని, మీకు ఏటువంటి సహాయం కావాలన్నా.. నాకు తెలియజేయండని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





## కేఎల్ యూనివర్శిటీతో నోవా అగ్రి గ్రూప్ కీలక ఒప్పందం

3 లో...

# సమన్వయంతో పని చేయండి

### ప్రభుత్వం నిర్ధేశిత లక్ష్యాలను సాధించాలి

### అధికారులు, బ్యాంకర్ల సమీక్షలో కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించా లన్నారు. జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 2024 మార్చి 31వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17,988 కోట్లకు గాను రూ.30,975.15 కోట్ల రుణాలు మంజూరు చేసి 172.19 శాతం ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. అలాగే. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.20,591.18 కోట్లగా నిర్ణయించగా, ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలకు సంబంధించి ఖరీఫ్‌లో రూ.3900.40 కోట్ల లక్ష్యానికి గాను, 2024 జూన్ 30వ తేదీ నాటికి రూ.2,368.97 కోట్ల రుణాలను అందజేసి 60.73 శాతం ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిం దన్నారు. అలాగే జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 32,657 స్వయం సహాయక సంఘాలకు 1671.03 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు లక్ష్యం కాగా,



మిగతా 3లో

# టిడిపి కార్యకర్తల రక్షణ నా బాధ్యత

### వైసిపి నేతలు దాడులు చేస్తే సహించేది లేదు

### దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హెచ్చరిక





దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలలో వైకాపా పార్టీ, నాయకులు విశ్వాసం కోల్పోయి టిడిపి కార్యకర్తలపై భౌతిక దాడులు చేస్తున్నారని, దాడులను సహించిది లేదని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కురిచేడు మండలంలోని దేకోనకొండ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు గాయపడి దర్శి ప్రభుత్వ వైద్యాశాలలో చెకిత్స పొందుతున్నారు. వారిని గొట్టిపాటి లక్ష్మి మంగళవారం పరామర్శించారు. మన ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని, ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా మూడు నెలల పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనరంజక పాలనను చేస్తూ మన్ననలు పొందుతున్నారని, విపత్కర వరదల సమయంలో ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా ప్రభు త్వంలోని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సహచర మంత్రులందరూ బెజవాడను వరద నుండి రక్షించి సాధారణ స్థితికి తేగలిగారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. కురిచేడు మండలం

మిగతా 3లో

## జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ 129వ జయంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు సాహిత్య ఔన్నత్యాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రజ్వలింపచేసిన మహోన్నత సాహితీవేత్త విశ్వనాథ సత్యనారాయణ అని ప్రజా కవి డాక్టర్ శ్రీనివాసుల శ్రీనివాస్ అన్నారు. సాహితీ భారతి అధ్వర్యంలో బాపట్ల జమేదార్ పేటలో సెప్టెంబర్ 10న జరిగిన విశ్వనాథ సత్యనారాయణ 129వ జయంతి సభ కు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. విశ్వనాథ సత్యనారాయణ ఒక్క వచన కవిత తప్ప మిగిలిన అన్ని సాహిత్య ప్రక్రియల్లో అద్భుత రచనలు చేసి, సాహితీవేత్త లెందరికో మార్గదర్శకులయ్యారని కొనియాడారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు, కాళిదాసు తదితరులు విశ్వనాథ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## చేనేత ఉత్పత్తుల కొనుగోలు చేసి పరిశ్రమను ప్రోత్సహించాలి: రాజా వర్ధన్

బాపట్ల, మేజర్‌న్యూస్: చేనేత ఉత్పత్తులను అమ్మకాలను ప్రోత్సహించడానికి కమీషనర్, చేనేత జౌళి శాఖ,వారి ఆధ్వర్యంలో ఈ నెల (సెప్టెంబర్) 13, 14వ తేదీలలో ఉదయం 10.00 గం. నుండి రాత్రి 9.00 గం. వరకు విజయవాడలోని ఎంజీ రోడ్డు లోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదిక నందు బయ్యర్ సెల్లర్ మీట్, చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకములు జరగనున్నవి. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి చేనేత సహకార సంఘములు, మాస్టర్ వీవర్లు, చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించడం, అమ్మకములు జరుగుతాయని తెలిపారు. కావున బాపట్ల జిల్లాలోని వస్త్ర వ్యాపారులు, మాల్స్, షోరూం యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చేనేత ఉత్పత్తుల కొనుగోలు చేసి చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని కోరారు జిల్లా చేనేత జౌళి సంక్షేమ శాఖ అధికారి రాజా వర్ధన్.

## వరి పొలాల్లో తెగుళ్ళ మందు స్ప్రే చేయాలి



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరంలో అధిక వర్షానికి నీట మునిగిన వరి పొలాలను బాపట్ల సైంటిస్టులు డాక్టర్ మృదుల, డాక్టర్ ఉషాలు పరిశీలించారు. మంగళవారం వారు రైతులతో మాట్లాడుతూ పొలాల్లో నీరు తగ్గిన వెంటనే వరిపై మల్టీ-కె, తెగుళ్ళ మందు కార్బండిజం స్ప్రే చేస్తేనే వరి మొక్కలు ధృడంగా వుంటాయన్నారు. రైతులు పొలాల్లోని నీటిని బయటికి పంపి పైరు రక్షణకు తగు జాగ్రత్తలు తీసికోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు, విఏఏ భూదేవి, ఎంఎల్‌వి ప్రసాద్, రైతులు సమ్మెట శ్రీనివాసరావు, పులి రత్తయ్య, యరగళ్ళ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేటికోట పంచాయతీలోని శంకర్ నగర్ కాలనీలో 9 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు వివరాలు మేరకు గణేష్ నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా బాబాయి వరస అయినా ఓ దుర్మార్గుడు మిఠాయిలు ఆశపెట్టి చిన్నారిని తీసుకెళ్లి మానవత్వం లేకుండా అత్యాచారానికి పాల్పడ్డాడు. కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ సంఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులతో విచారించి ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఆమె వెంట కందుకూరు డిఎస్ ఎ.శ్రీనివాస్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అంకమ్మ ఉన్నారు.

# రాగద్వేషాలకు అతీతుడు ఆనందబాబు: సోమరౌతు అనూరాధ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పార్టీలు,కులం,మతం, ప్రాంతం వంటి రాగద్వేషాలకు అతీతంగా అందరినీ సమభావంతో ఆదరించి తన సేవలను అందించిన గొప్ప ప్రజానాయకుడు ఆనందబాబు అని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు. వేమూరు నియోజకవర్గం శాసన సభ్యులు నక్కా అనందబాబు పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం అనురాధ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ ను అనూరాధ కట్ చేసి ఘనంగా వేడుకలు ప్రారంభించారు. ఈసందర్భంగా అనురాధ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని,సంక్షేమ రాజ్యస్థాపన జరగాలని కలలు కన్న ప్రజానాయకుడు ఆనందబాబు అని ఆమె అన్నారు.ఆయన వేసే ప్రతి అడుగు ప్రజల కోసమే ప్రతి నిమిషం ప్రజాసేవకే అంకితం చేసిన మనసున్న నాయకులు ఎమ్మెల్యే ఆనందబాబు అని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గం అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పనిచేసిన ఆనం ద్ అన్న, రానున్న రోజుల్లో మంత్రి పదవిని చేపట్టి రాష్ట్రం మరియు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ఈ సందర్భంగా అనురాధ అనందబాబుని కోరారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో అనూరాధ ఆధ్వర్యంలో విధ్యార్థులకు జామెట్రీ బాక్స్ లు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం విధ్యా ర్థులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమములో జనసేన నాయకులు సోమరౌతు బ్రహ్మం, మురాల వాసుదేవ్ గౌడ్,దాస్,తాడికొండ కోటేశ్వరరావు, అమ్మయ్య, నాని,చందు,కొండిశెట్టి శివరామ ప్రసాద్ మరియు జనసేన, బీజేపీ,తెలుగుదేశం యువత నాయకులు, జనసేన వీరమహిళలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు





రేపల్లే, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పశు సంపద పైన ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి వరద కన్నీటిని మిగిల్చింది వరద ముంపు వలన పశువుల కోసం దాచుకున్న మేత మొత్తం తడిసిపోయి మునిగిపోయి కుళ్ళిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న మా అందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పశు సంవర్ధక శాఖ ద్వారా మేతను అలాగే టిఎంఆర్ దాణ అందించడం మాకు ఎంతగానో ఆనందంగా ఉందని పాడి రైతులు ధన్యవాదాలు తెలిపారు. తుళ్లూరు మురళీ కృష్ణ పాడి రైతు రావి అనంతవరం మాట్లాడుతూ నాకు 12 పాడి పశువులు ఉన్నాయని వాటి నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని వరద వల్ల మేత మొత్తం కొట్టుకుపోయి మేత కొరత ఏర్పడిందని ప్రభుత్వం వారు వెంటనే స్పందించి బస్సు శాఖ ద్వారా మేతను వైద్యను దాన అందించడం మాకెంతగానో సహాయపడ్డాయని స్థానికంగా పశుసంవర్ధక శాఖ పనితీరు అభినందనీయమని తెలిపారు. మోపిదేవి వీర రాఘవమ్మ గొర్రెల యజమాని పల్లెపాలెం పెనుమూడి నాకు 150 గొర్రెలు ఉన్నాయని వాటితోనే కుటుంబ పోషణ జరుగుతుందని ఇటీవల వరద ప్రభావం వల్ల గొర్రెలకు మేత కోసం ఎంత ఇబ్బంది పడ్డామని ప్రభుత్వం వారు పశు సంవర్ధక శాఖ ద్వారా అందించిన సహాయం మరచిపోలేనిదని ఆమె ఆనందం వ్యక్తం చేశారు స్థానికంగా పనిచేస్తున్న డాక్టర్లు కూడా పశువులకు వైద్యం అందించడం ఎంతగానో ఉపయోగపడిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు

## నిత్యవసర సరుకులు పంపిణీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: హార్వెస్ట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కొల్లూరు మండల పరిధిలోని చింతలంక, పెదలంక గ్రామాలలో వరద పంపుకు గురైన వారికి నిత్యవసర సరుకులను వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## అన్న క్యాంటీన్‌కు విరాళం అందజేత



నగరం, మేజర్‌న్యూస్ : రేపల్లెలోని అన్న క్యాంటీన్‌కు 4 వేల రూపాయిలు చెక్కును మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్‌కు స్థానిక మండల పరిధిలోని బెల్లంవారిపాలెం గ్రామానికి చెందిన వెలగపూడి శివసుబ్రహ్మణ్యేశ్వరరావు-విజయలక్ష్మి దంపతులు విరాళంగా అందజేశారు. వారి కుమారుడు లక్ష్మణచౌదరి పుట్టిన రోజు సందర్భంగా ఈ చిన్న మొత్తాన్ని అందజేసినట్లు తెలిపారు.

## చిన్న పులివర్రు గ్రామంలో శాస్త్రవేత్తలు పర్యటన

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని చినపులివర్రు గ్రామంలో మంగళవారం బాపట్ల శాస్త్రవే త్తలు పర్యటించి వ్యవసాయం సంబంధించిన వరి వంగ డాల్లో ఎలా పిచికారి చేయాలని రైతులకు తగు సూచన లు ఇచ్చారని కొల్లూరు మండల వ్యవసాయ శాఖ అధి కారి ఆర్ వెంకటేశ్వరరావు. మంగళవారం తెలియజేశారు.

# రక్తం వృద్ధిచెందే ఆహార పదార్థాలు తీసికోవాలి



నగరం, మేజర్‌న్యూస్: గర్భవతులు, బాలింతలు రక్తం వృద్ధిచెందే ఆహార పదార్థాలైన ఆకుకూరలు, కూరగాయలు, పాలు, కోడిగుడ్లతోపాటు విటమిన్లు, ప్రొటీన్లు, మాంసకృత్తులు తీసుకోవాలని మండల పరిధిలోని ధూళిపూడి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్. బాబురావు అన్నారు. మంగళవారం మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. గర్భవతులు, చిన్నపిల్లలు, బాలింతలు పోషకాహార విలువలు గూర్చి ఆయన మాట్లాడారు. గర్భవతులు క్రమం తప్పకుండా ప్రతి నెలా డాక్టర్ వద్ద పరీక్షలు చేయించుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే పోషకాహారాన్ని సద్వినియోగం చేసికోవాలని, కాన్పు సమయాల్లో 102, 108 వాహనాలను ఉపయోగించుకోవాలన్నారు. తొలుత అంగన్‌వాడీ టీచర్లు తయారు చేసిన పోషకాలున్న ఆహార పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజరు ఎస్. సునీత, సీహెచ్‌సీ సూపర్‌వైజర్ జిఎస్ త్యాగరాజు, ఎంఎల్‌హెచ్‌పి కె. రాజేశ్వరి, ఎఎన్‌ఎం కె. విమల, అంగన్‌వాడీ టీచర్లు కె. ఛాయదేవి, వై. నళిని, డి. ఇందిరారాణి, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల వారికి నిత్యవసరాలు పంపిణీ



భట్టిప్రోలు, మెజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గంలోని భట్టిప్రోలు మండలంలో వరద ముంపుకు గురి అయిన ప్రాంతాలు భట్టిప్రోలు పంచాయతీలోని మూడు ఎస్టి కమ్యూనిటీ కి చెందిన 238 కుటుంబాలకు (వీఆర్వో)విలేజ్ రీ కన్స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-గ్రామ పునర్నిర్మాణ సంస్థ ఆపరేషన్ డైరెక్టర్ ఫాదర్ వేళాంగిణి రాజు ఎస్ జె మరియు అసోసియేట్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేల్ ఎస్ జె సహాయ సహకారాలతో మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గారి సోదరులు శివప్రసాద్,వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గారి ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం,3 కేజీల కందిపప్పు, 2ప్యాకెట్లనూనె,2 కేజీల పచ్చళ్ళు, మరియు 2 సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంతాని మురళీధర్ రావు,తాత ఏడుకొండలు,కోప్ప నాతి రాజశేఖర్,కేసన రామకృష్ణ,బొర్ర శేషగిరిరావు వెల్లటూరు గ్రామ పెద్దలు వెంకటేశ్వరరావు వాకా శేషుబాబు,రవికుమార్,యానాది మహానాడు సంఘ జిల్లా అధ్యక్షులు కొమరగిరి నాగేశ్వరరావు, చలివేంద్రం వెంకయ్య, ఉప్పు సుబ్రహ్మణ్యం మరియు వీఆర్వో సంస్థ రేపల్లె సర్కిల్ బృందం పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాన్ని అందజేసిన ఏఎస్పీ నాగేశ్వరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీస్ శాఖలో ఆర్మడ్ రిజర్వు విభాగంతలో విధులు నిర్వహిస్తూ 8.11.2023న అనారోగ్యంతో మరణించిన బి.సుబ్బారావు కుమారుడు బి. క్రాంతికుమార్‌కి కారుణ్య నియామకాన్ని అందజేశారు. డిపివోలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం కల్పిస్తూ అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని, వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చునని, పోలీసు శాఖ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అడిషనల్ ఎస్పీ భరోసా కల్పించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, వృత్తి నైపుణ్యం పెంచుకొని అప్పగించిన విధులను సమర్థవంతంగా చేస్తూ అధికారుల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్య క్రమంలో డీపీఓ ఏవో సులోచన, ఏ సూపరింటెండెంట్ శైలజ పాల్గొన్నారు.




# వరద బాధితులకు విద్యుత్తు ఉద్యోగుల భారీ విరాళం

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

వరద బాధితుల కోసం విద్యుత్తు శాఖ ఉద్యోగులు భారీ విరాళాన్ని ప్రకటించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నేతృత్వంలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఒకరోజు జీతాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తం రూ. 10,61,81,614 లను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడానికి విద్యుత్ ఉద్యోగులు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పది రోజులుగా విజయవాడ నగరంలో వరదల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ముందు చూపుతో వ్యవహరిస్తూ బాధితులకు అండగా నిలబడుతున్నారని, పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడారని కొనియాడారు. 70 ఏళ్లకు పైబడినా కూడా సీఎం రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి అందిస్తున్న సేవలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పని చేస్తూ తమ సేవలు అందిస్తున్నారని అభినందించారు. విద్యుత్ ఉద్యోగులు సమిష్టి కృషి కారణంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో 3-4 లక్షల విద్యుత్ కనెక్షన్ల పునరుద్ధరణ చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే కాకుండా ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు కూడా ముందుంటారని తెలిపారు. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు కూడా ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పని చేస్తారన్నారు. ఇప్పుడు కూడా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకురావడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు, ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి, సీపీడీసీఎల్ సీఎండీ పట్టంశెట్టి రవిసుభాష్, విద్యుత్ ఇంజినీర్ల అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగుల ఐకాస ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేయండి

**మొదటి పేజీ తరువాయి** 2024 జూన్ 30వ తేదీ నాటికి 7982 స్వయం సహాయక సంఘాలకు 616.19 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు చేసి 24.44 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో రైతులు, మహిళా సంఘాలు, విద్యార్థులకు బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను తరచూ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, లీడ్ జిల్లా మేనేజర్ రమేష్, డిఆర్డిఎ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు వసుంధర, రవి కుమార్, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, డా. బేబి రాణి, జనార్ధన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి గోపి చంద్, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, ఎపిఎంఐపి పిడి రమణ, డిటిడబ్ల్యూఓ జగన్నాథ రావు, చేనేత, జౌళి శాఖ ఎడి ఉదయ కుమార్ అన్ని జిల్లా బ్యాంకు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తల రక్షణ నా బాధ్యత

**మొదటి పేజీ తరువాయి** దేకనకొండ గ్రామంలో వినాయకుని నిమజ్జన ఉత్సవాల సందర్భంగా తెలుగుదేశం కార్యకర్తలపై వైసిపి వాళ్ళు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వైసిపి వారి దాడిలో గాయపడి దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దాదాపు పదిమంది తెలుగుదేశం శ్రేణులను మంగళవారం సాయంత్రం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పరామర్శించారు. ప్రతి తెలుగుదేశం కార్యకర్త రక్షణ బాధ్యత నాదని, వైసీపీ దాడులు దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదని, వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు. దాడులకు తెగబడ్డ వైసిపి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇక భవిష్యత్తులో దర్శి ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ విజ్ఞప్తి చేశారు. ప్రశాంతమైన దర్శిగా ఉండాలని, ప్రజలు జీవనానికి ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని అభివృద్ధి ధ్యేయంగా ముందుకు నడవాలని దర్శిని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని గొట్టిపాటి లక్ష్మి వివరించారు.

# కేఎల్ యూనివర్శిటీతో నోవా అగ్రి గ్రూప్ కీలక ఒప్పందం

### ఉమ్మడి పరిశోధనలు నియామకాల ఇంటర్న్‌షిప్ గ్రీన్‌సిగ్నల్
### ఈ ఒప్పందం విద్యార్థులకు బంగారు భవిష్యత్తు
### నోవా అగ్రి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్‌కుమార్

**సూర్యప్రతినిధి, ఒంగోలు**



కేఎల్ యూనివర్సిటీ (కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా వడ్డేశ్వరంతో నోవా అగ్రి గ్రూప్ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. నోవా ఆగ్రిగ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ఏటుకూరి కిరణ్‌కుమార్, కేఎల్ ఈఎఫ్ గౌరవాధ్యక్షుడు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కోనేరు సత్యనారాయణ, డాక్టర్ జి.పార్ధసారధివర్మలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులకు ఉమ్మడి పరిశోధన, నియామకాలు, ఇంటర్న్‌షిప్ ఆఫర్‌లకు సంబంధించి నోవా గ్రూప్, యూనివర్సిటీల మధ్య అవగాహన కూర్చున్నారు. అనంతరం యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి నోవా ఆగ్రి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ ప్రసంగించారు. విద్యార్థుల భవిష్యత్తుకు తగిన సలహాలు ఇచ్చారు.

నోవా అగ్రిగ్రూప్, కేఎల్ యూనివర్సిటీల మధ్య ఈ ఒప్పందం విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. వ్యవసాయా అనుబంధం రంగాలను ప్రోత్సహిస్తూ అన్నదాతల అభ్యున్నతికి నోవా అగ్రి గ్రూప్ విశేష కృషి చేస్తుందన్నారు. కోట్లాదిమంది రైతాంగానికి ప్రతినిత్యం సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. అగ్రి ఉత్పత్తులలో నోవా అగ్రి గ్రూప్ అగ్రభాగాన నిలిచిందన్నారు. అనేకమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. అనేకమంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కార్పొరేట్ కంపెనీలలో వివిధ హోదాలలో పనిచేస్తున్నారని తెలిపారు. కృషి పట్టుదల విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి పేరు ప్రఖ్యాతలు పొందాలని విద్యార్థులకు సూచించారు. కేఎల్ ఈఎఫ్ గౌరవాధ్యక్షుడు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కోనేరు సత్యనారాయణ, డాక్టర్ జి. పార్ధ సారధి వర్మ లు మాట్లాడుతూ కోనేరు లక్ష్మయ్య ఛారిటీస్ 1980 సంవత్సరంలో ట్రస్ట్‌గా స్థాపించబడిందన్నారు. 1980-81 విద్యా సంవత్సరంలో కెఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌ను ప్రారంభించి అనేకమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు.

కేఎల్‌ఈఎఫ్ డీమ్డ్ యూనివర్శిటీ 1980-81లో స్థాపించినట్లు తెలిపారు. 2006లో కెఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అటానమస్‌గా అప్‌గ్రేడ్ చేయబడిందన్నారు. UGC, MHRD ప్రభుత్వం ద్వారా 2009లో డీమ్డ్ టు బి యూనివర్శిటీగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. 2012లో డీమ్డ్ టు బి యూనివర్శిటీగా ఈ సంస్థ A గ్రేడ్‌తో NAAC చేత గుర్తింపు పొందిందని, తరువాత 2018లో A++ గ్రేడ్‌తో NAAC ద్వారా మళ్లీ గుర్తింపు పొందిందన్నారు. 2019లో UGC, MHRD ఈ సంస్థను కేటగిరీ I ఇన్‌స్టిట్యూషన్‌గా ప్రకటించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నోవా గ్రూప్ సౌత్ నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా వినాయకునికి పూజలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వినాయక చవితి పర్వదిన సందర్భంగా మండలంలోని పందిళ్ళపల్లి పాతూరులోని పోతురాజు శిలవద్ద ఏకదంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం రాత్రి మోటుపల్లికి చెందిన కొటికలపూడి సుబ్బయ్య, శాంతి, వారి అల్లుడు, కుమార్తె చెరుకూరి నాగబ్రహ్మం, సౌమ్య, కుటుంబసభ్యులు ఉభయదాతలుగా వినాయకుడికి మూడవ రోజు పూజలు చేశారు. నాలుగో రోజు అయిన మంగళవారం ఆర్. మల్లిఖార్జునరావు,లీల సురేఖ, విశ్వశ్రీ సాయి కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో గుమ్మడి సుశీల, తిరుమల పెద్ద శ్రీనివాసరావు, చిన్న శ్రీనివాసరావు, బొజ్జా రమణమ్మ, జి.పవన్, పొగడదండ నాగేశ్వరి, శ్రీహరి, తిరుమల విజయలక్ష్మి, ఏ.కల్పన, భక్తులు పాల్గొన్నారు.

## టూరిస్ట్ బస్సు నుంచి జారిపడిన వ్యక్తి మృతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: అనంతపూర్ అమరావతి హైవే రహదారి త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి గ్రామ సమీపంలో చత్తీస్‌గడ్ నుండి శ్రీశైలం వెళుతున్న టూరిస్ట్ బస్సులో క్లీనర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఫుట్ బోర్డు నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పోలీసులు కథనం ప్రకారం...చత్తీస్‌గడ్ నుండి శ్రీశైలం వెళ్తున్న యాత్ర బస్సులో క్లియర్‌గా పనిచేస్తున్న ఆ రాష్ట్రంలోని దుర్గ్ గ్రామానికి చెందిన త్రిలోచనా ఠాగూర్ ఫుట్ బోర్డు నుండి కాల్ దారి బస్సు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు మృతి చెందిన వ్యక్తి ఆధార్ కార్డు ద్వారా గుర్తించినట్లు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పల్లెపాలెం వరద బాధితులకు బోజన సౌకర్యం కల్పించిన ఉపాధ్యాయిని



రేపల్లే, మేజర్‌న్యూస్: వరద తగ్గడంతో పల్లెపాలెం ప్రజలు ఒక్కొక్కరు గృహాలకు చేరుకుంటున్న విషయం తెలుసుకున్న బాపట్ల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని యాతం సౌజన్య 400 మందికి మంగళవారం ఆహార ప్యాకెట్లను వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు వీఆర్వో రామస్వామి సర్పంచ్ దారం విజయ్.బి మణి వరకుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## వరద ప్రాంత రైతులకు దాణా పంపిణీ

రేపల్లే, మేజర్‌న్యూస్: వరద బాధిత గ్రామాలలో పశువులకు దాణాతో పాటు వైద్యం కూడా అందిస్తున్నామని రేపల్లె సబ్ డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ నాంచారయ్య తెలిపారు మంగళవారం రేపల్లె మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన పెనుముడి పల్లెపాలెం రావిఅనంతవరం చోడాయపాలెం ఎస్.టి కాలనీ, పిరట్లాంక ఎస్.టి.కాలనీ గ్రామాలలో పశు పోషకులకు ప్రభుత్వం ద్వారా పశుసంవర్ధక శాఖ ద్వారా పశు పోషకులకు, రైతులకు దాణా పంపిణీ చేయటం జరిగింది 3 గ్రామాలలో కలిపి వరద ముంపునకు గురై పచ్చిమేత, ఎండు గడ్డి కొరత వున్న 198 పశువులకు, 300 సన్న జీవాలకు 2.2 మెట్రిక్ టన్నులు దాణా పంపిణీ చేశామన్నారు. ఇప్పటివరకు 2.2 మెట్రిక్ టన్నులు టి.ఎం.ఆర్ (సంపూర్ణ మిశ్రమ దాణా) అందించి వున్నామని తెలిపారు. అన్ని పశువులకు ఈ గ్రామలలో అనిమల్ హెల్త్ క్యాంపుల ద్వారా వాక్సినేషన్ అనారోగ్యంగా వున్న పశువులకు వైద్యం చేసామని మండలంలో ఎక్కడా పశు ప్రాణనష్టం జరగలేదని మండల పశువైద్యాధికారి డాక్టర్. ఎ.ప్రవీణ్‌కుమార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రత్నం, వంశీ, వి.ఆర్.ఓ ఉప్పాల శ్రీనివాస్, మురళి రైతులు పాల్గొన్నారు

## నేడు ఒంగోలుకు మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఒంగోలు పార్లమెంట్ సభ్యు లు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు నగరంలోని రామ్ నగర్ 2వ లైన్‌లో మాగుంట కార్యాలయంలో మాగుంట ప్రజలకు అందు బాటులో ఉంటారు. 11కి ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1కి మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. రాత్రి 7 గంటల నుండి ఒంగోలులో గాంధీ రోడ్డులో ఇందిరాగాంధీ బొమ్మ దగ్గర స్వర్ణ కారుల అసోసియేషన్, గాంధీ రోడ్డులో రాముల వారి గుడి దగ్గర గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్, కోర్టు సెంటర్ లో కార్పొరేటర్ టి. రవితేజ (కిట్టు), రాజా పానగల్ రోడ్డులో తూము సుబ్బారావు, కొణిజేడు బస్సు స్టాండులో దండె అనిల్ నిర్వహించు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొంటారు. 8.30 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## వరద ప్రాంతాల్లో మంత్రులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్,డోలా బాల వీరాంజనేయ స్వామి, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కమలా పురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఇతర శాసన సభ్యులతో కలిసి గొల్లపూడి వంతెన, జక్కంపూడి కాలనీలో మంగళవారం పర్యటిం చారు. ప్రతి వీధికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. నష్టపరి హారాన్ని వీలైనంత త్వరగా అంచనా వేసి, బాధితులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మంత్రి, శాసనస భ్యులతో కలిసి బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. స్థానికులకు ఎటువంటి అవసరం వచ్చినా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

## వరద బాధితులకు విఆర్‌ఓ ఆర్గనైజేషన్ సాయం



రేపల్లే మేజర్ న్యూస్: వరద బాధితులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీ యమని రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ అన్నారు.మంగళవారం రేపల్లె రూరల్ మండలం వరద ముంపుకు గురి అయిన ప్రాంతాలు బొబ్బర్లంక,లంకేవానిదిబ్బ గ్రామంలో ని బాధిత కుటుంబాలకు (విఆర్వో) విలేజ్ రీకన్స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- గ్రామ పునర్నిర్మాణ సంస్థ ఆపరేషన్ డైరెక్టర్ ఫాదర్ వేళాంగిణి రాజు ఎస్ జె, అసోసియేట్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేల్ ఎస్ జె సహాయ సహకారాలతో ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, 3 కేజీలు కందిపప్పు, 2 ప్యాకెట్ల నూనె, 2 కేజీల పచ్చళ్ళు 2 శానిట రీ నాప్కిన్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంతాని మురళీధరరావు, తాత ఏడుకొండలు, కోవనాతి రాజశేఖర్, కేసన రామకృష్ణ బొబ్బర్లంక తెలుగుదేశం పార్టీ నాయకు లు వి.ఆర్.ఓ.సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా మేము సైతం

- బాధితులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్న దాతలు
- దాతలు దాతృత్వం అభినందనీయం: డాక్టర్ గొట్టిపాటి





దర్శి, మేజర్‌న్యూస్: విజయవాడలో వరదలు కారణ ంగా పూర్తిగా దెబ్బ తిని ప్రజలు నిరాశ్రయులు అయ్యారు. వారిని ఆదుకునేందుకు దాతలు మేము సైతం అంటు ముందుకు వస్తున్నారు. దర్శి పట్టణం లో 19వ వార్డు కౌన్సిలర్ దారం నాగవేణి సుబ్బారావు లక్ష రూపాయలను దర్శి నియోజకవర్గం టిడిపి ఇం చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి అందచేశారు. సందువారి పాలెంకు టిడిపి యూత్ 42,116లు నగదును అందచేశారు. బండివెలిగండ్లకు చెందిన టిడిపి నాయ కులు యాదల గురునాథం, వెంకటేశ్వర్లు, కురంగి శ్రీను, మల్లె నరసింహ రావు 10 వేలు రూపాయలను అందచేశారు. ముండ్లమూరు మండలం లోని బొప్పిడి వారి పాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వడ్లమూడి శ్రీను, వల్లపునేని ప్రసాద్, ఇంజం శ్రీను, రవి, కాపూరి శివ నాగేశ్వరరావు, లాం శ్రీను 10 వేలు రూపాయలను అందచేశారు. దాతలను గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అభినందించారు.

# రిమ్స్ డాక్టర్ల నిర్లక్ష్యం, ట్రీట్మెంట్ రికార్డులు మాయంపై విచారణ హుళక్కేనా...?

ఒంగోలు, మేజర్‌న్యూస్: రిమ్స్ డాక్టర్ల నిర్లక్ష్యం, ట్రీట్మెంట్ రికార్డుల మాయంపై జరిగే విచారణ హుళక్కేనని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రిమ్స్ ఆవరణలో సుజన్ విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ పేసెంట్ మక్కెన వర కుమార్ ఫిర్యాదు మేరకు మంగళవారం రిమ్స్‌లో జరగాల్సిన విచారణకు నలుగురు టీమ్ ఆఫ్ డాక్టర్స్‌లో ఇద్దరు డాక్టర్లు హాజరు కాలేదని సుజన మండిపడ్డారు. జూలై 13న దాడికి గురై, రిమ్సొ ట్రీట్మెంట్ నిరాకరణకు గురైన దళిత యువకుడు వర కుమార్ ట్రాట్మెంట్ రికార్డులను మాయం చేశార న్నారు. వరకుమార్ పై దాడి చేసిన యువకుల ప్రమే యంతో వరకుమార్‌ను



రిమ్స్ నుంచి బయటకు పంపించిన డాక్టర్లు సునీల్, భాషలపై తాను, దళిత నాయకులు నీలం నాగేంద్రరావులు సెప్టెంబర్ 5న రిమ్స్ సూపరెంట్ దుర్గాదేవికి ఫిర్యాదు చేశామన్నారు. వర కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన పోలీసులకు డాక్టర్లు ఇచ్చిన రిపోర్టుల్లో కుమా రుకు నిజంగా తగిలిన నిజమైన గాయాల గురించి రిమ్స్ డాక్టర్లు ప్రస్తావించలేదని, ట్రీట్మెంట్ రికార్డుల మాయం చేశారని ఫిర్యాదు చేసేమన్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 10 మంగళవారం నలుగురు టీం ఆఫ్ డాక్టర్స్‌తో విచారణ జరిపిస్తామని సూపరెంట్ దుర్గాదేవి హామీ ఇచ్చారన్నారు. 11 గంటలకు ఫిర్యాదు దారుడ్ని విచారణకు రమ్మన్నారని, రిమ్స్ సూపరెంట్ కనిపించ కుండా పోయారని, నలుగురు విచారణ కమి టీ సభ్యు ల్లో ఇద్దరు డాక్టర్లు విచారణకు హాజరు కాలే దన్నారు. బాధితుడికి న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని సుజన్ మాదిగ స్పష్టం చేశారు.

# ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే లక్ష్యం: ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంబే ద్కర్, జగ్జీవన్ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని అన్నారు. అం దుకే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వగానే మొదటి సంతకం మెగా డిఎస్సి మీద చేశారన్నారు. యర్రగొండ పాలెంలో కూడా బహుళజాతి కంపెనీలతో నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పిస్తున్నామని, భవి ష్యత్తులో మరిన్ని ఉద్యోగాలను అందిస్తామని అయన



తెలిపారు. కార్యక్రమంలో నిరుద్యోగ అభ్యర్థులు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జిల్లా అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల సిబ్బంది, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మారెళ్ళకు జబర్దస్త్ అప్పారావు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా మారెళ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జనానికి సినీ నటుడు, జబర్దస్త్ అప్పారావు వస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. మారెళ్లలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమం బుధవారం జరగనుంది. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ అప్పారావు తన స్నేహితుడు గార్లపాటి కృష్ణ ఆహ్వానం మేరకు వినాయక నిమజ్జనం కార్యక్రమానికి వస్తున్నారు. ఈ కార్యక్రమానికి మారెళ్ళ గ్రామంలోని భక్తులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు విచ్చేసి విమర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జబర్దస్త్ అప్పారావు కోరారు. తనను ఆహ్వానించిన గార్లపాటి కృష్ణ వినాయక విగ్రహ కమిటీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పీఎఎల్ ల్యాబ్స్‌పై డీఇఓ సమీక్ష

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని 33 పాఠశాలలో జరుగుతున్న పిఎఎల్ ల్యాబ్స్‌పై మంగళవారం సమగ్ర శిక్ష కార్యాలయంలో డిఇఓ సుభద్రా దేవి సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూ నందు ప్రతి పాఠశాల యూ సేజ్ గురించి చర్చించారు. పిఎఎల్ ల్యాబ్ యూసేజ్ పెంచడానికి అనుసరించవల్సిన విధానాలను పిల్లలో పిఎఎల్ ల్యాబ్ గురించి ఆసక్తి పెంచడానికి గల మార్గాలను అంతేకాకుండా పిఎఎల్ ల్యాబ్ బాగా నిర్వహించి జిల్లాలో అన్ని పాఠశాలల కన్నా ముందున్న జడ్పిహెచ్ఎస్ మార్కొండాపురం పాఠశాల, జడ్పిహె చ్ఎస్ కారుమూడివారిపాలెం పాఠశాలలను డిఇఓ అభినందించారు. రాష్ట్ర పిఎఎల్ కోఆర్డినేటర్ కిషోర్, యశస్విని, పిఎఎల్ డిఎన్ఓ మాధవి లత, జడ్పిహెచ్



ఎస్ కారుమూడి వారి పాలెం, జడ్పిహెచ్ ఎస్ ఇనమ నమెళ్లూరు, జడ్పిహెచ్ ఎస్ నాగులు ప్పలపాడు సందర్శించి పిఎఎల్ ల్యాబ్ యూసేజ్ గురించి, మెరుగుపరచవల్సిన మార్గాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిఎఎల్ కోఆర్డినేటర్ కిషోర్ బాబు, యశస్విని, డివైఇఓ సామా సుబ్బారావు, పిఎ ఎల్ డిఎన్ఓ సిహెచ్ మాధవి లత, ఎఫ్ఎంఎస్‌లు ధనలక్ష్మి, ఖాసిం వలి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌గా డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి యూనివర్శిటీ జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్)కో ఆర్డినేటర్‌గా సోషల్ వర్క్ విభాగంలో అధ్యాపకునిగా పని చేస్తున్న డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్‌ను నియమిస్తూ ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు మంగళ వారం ఉత్తర్వులను ఇచ్చారు. గతంలో ఆయన ఏ.కే. యూ ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్‌గా పని చేయడం జరి గింది. గత సంవత్సరం కాలం పాటుగా ఎన్.ఎస్. ఎస్.కో ఆర్డినేటర్‌గా ఆయన ఆంధ్రకేసరి యూని వర్శిటీ అభివృద్ధి కోసం చేసిన సేవలను పరిగణలోకి తీసుకున్న యూనివర్శిటీ అధికారులు మరలా కూడా ఆయన్నే సదరు పోస్టులో నియమించే ందుకు సంకల్పించారు. ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఉపకుల



పతి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి సూచనల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు ఏ.కే.యూ నూతన ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్‌గా డాక్టర్ హర్షను నియ మించడంతో ఆయన మంగళవారం నాడు వి.సి ప్రొఫె సర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. అనంతరం డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తనకు ఈ అవకాశాన్ని ఇచ్చిన వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరులకు హృద య పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్‌గా నియమితు లైన డాక్టర్ హర్షను యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి, సి.డి.సి.డీన్ డాక్టర్ జి. సోమ శేఖర, సోషల్ వర్క్ విభాగం హెచ్.ఓ.డి డాక్టర్ పిల్లి వెంకట రావు, ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్. శ్రీనివాస్, బోధన, బోధనేతర సిబ్బంది హృదయ పూర్వకంగా అభినందించారు.



## నూకసానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్ న్యూస్ : టిడిపి ఒంగోలు పార్లమెంటు సభ్యులు నూక స్వామి బాలాజీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులు కలిసి శాలువా కప్పి సత్కరించి, బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నూక సాని బాలాజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి ఆవులూరి ఎలమంద జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, కల్లూరి సోమయ్య, తానికొండ వెంకట్రావు, ముని శీను, త లమల్ల వెంకట్రావు తదితరులు ఉన్నారు.



## నూకసానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గునుపూడి భాస్కర్

పొదిలి, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ కలిసి శాలువా కప్పి, బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఆయన వెంట భాష్యం శ్రీనివాసులు పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## నూకసాని కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బత్తుల వెంకటేశ్ యాదవ్

పొదిలి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయననివాసంలో టిడిపి రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేష్ యాదవ్ శాలువా కప్పి, బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులకు రూ.4 లక్షల 24వేలు విరాళం

తాళ్లూరు, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో ఇంఛార్జి గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో వరద బాధితులకు తాళ్లూరు మండల టిడిపి నాయకులు అండగా నిలిచారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మిని కలిసి మండల టిడిపి తరపున 4, 24,000 రూపాయలను వరద బాధితుల సహాయార్థం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు , రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు బడే, పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి మెడగం వెంకటేశ్వర రెడ్డి, ఐ.శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ వెంకట్రావ్, యాతం శ్రీనివాసరెడ్డి, కొర్రపాటి రామయ్య, తాళ్లూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల

పొదిలి, మేజర్ న్యూస్ : మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, భార్య వసంత లక్ష్మి , టిడిపి నాయకులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. వీరితోపాటు కుమార్తె భవ్య నందిని , రాష్ట్ర టిఎన్ఎస్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ సురేఖదంపతులు మార్కాపురం మాజీమున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ వైయస్ దంపతులు తదితరులు ఉన్నారు.



## నూకసానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన స్వర్ణ గీత

పొదిలి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మెంబర్, మాజీ సర్పంచ్ డాక్టర్ స్వర్ణ గీత, ప్రముఖ న్యాయవాది డాక్టర్ స్వర్ణ వెంకటేశ్వర్లు దంపతులు కలిసి శాలువా కప్పి, బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## వరదభాదితుల సహాయార్ధం 10లక్షల విరాళం



సిఎస్‌పురం, మేజర్న్యూస్ : విజయవాడ వరదభాదితుల సహాయార్థం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెంది విజయవాడ నగరంలో స్థిరపడిన ప్రముఖ పారిశ్రామికవేత్త,పి.వి.యస్ గ్రూపుసంస్థల చైర్మన్ పాములపాటి వెంకటశేషయ్య 10లక్షల రూపాయల చెక్కును మంత్రి నారాలోకేష్ కు అందజేశారు. సోమవారం విజయవాడలో రాష్ట్ర ఆబ్కారీశాఖ మంత్రి కొల్లురవీంద్రతో మంత్రి నారాలోకేష్ ను కలిసి చెక్కు అందజేశారు. ఈసందర్భంగా వరదభాదితులకు ఆర్థిక సహకారం అందజేసిన పాములపాటి వెంకటశేషయ్యను మంత్రులు నారాలోకేష్,కొల్లురవీంద్ర అభినందించారు.



## 32వేలకు గణేష్ లడ్డును దక్కించుకున్న టిడిపి నాయకులు గోగా

పొదిలి, మేజర్ న్యూస్ :మండలంలోని మల్లవరంలో గణేష్ నిమజ్జన సందర్భంగా టీడీపీ నాయకులు గోగా ఆంజనేయులు గణేష్ లడ్డును రూ.32000 కు పాట ద్వారా దక్కించుకున్నారు.మాజీ సర్పంచ్ మల్లవరం వెంకటరావు ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమం వైభవంగా జరిగింది.గ్రామ ప్రజలు యువకులు, మహిళలు చిన్నారులు ఉత్సాహంగా గులాములు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బి.ఎన్

సంతనూతలపాడు, మేజర్న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

# కనిగిరి చేరిన సైనికుల సైకిల్ యాత్ర

కనిగిరి ,మేజర్ న్యూస్ :టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ రక్షణ ,భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆర్మీ సైకిల్ యాత్ర చేపట్టింది .కశ్మీర్ లోని సియాచిన్ నుంచి అండ మాన్ నికోబార్ దీవుల్లోని ఇందిరా పాయింట్ వరకు చేప డుతున్న సైకిల్ యాత్ర మంగళవారం కనిగిరి చేరుకుంది .ఇద్దరు మేజర్లు ,30 మందితో కూడిన సైనికులు స్థానిక అమరావతి గ్రౌండ్స్ నుంచి సైకిళ్లపై జాతీయ జండాలు చేతబట్టి ర్యాలీగా కూటమి శ్రేణులతో కలసి ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంకు చేరుకున్నారు.ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థులు చర్చి సెంటర్ నుంచి జూనియర్ కాలేజ్ వరకు 400 అడుగుల భారీ జాతీయ జండాతో ఘన స్వాగతం పలికారు.ప్రజలు, దేశభద్రతే లక్ష్యంగా ఆర్మీ కృషి చేస్తుందని విద్యార్థులకు ఆర్మీ మేజర్లు అవగాహన కల్పించారు .ఇప్పటి వరకు కనిగిరికి యాత్ర 3269 కిలోమీటర్లు వరకు సాగింది.మొత్తం యాత్ర 5,500 కి.మీ మేర చేపట్టనున్నారు.ఈ యాత్రలో మేజర్లు, సిపాయిలు, కనిగిరి సీఐ షేక్ ఖాజావలి ,ఎస్సై టి త్యాగరాజు ,టీడీపి పట్టణ






అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి ,పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి ,వివిఆర్ మనోహరరావు ,చింతలపూడి తిరుపాలు .ప్రధానోపాధ్యాయులు సంజీవి ,ఎన్సిసి స్టూడెంట్స్, విద్యార్థులు,ఉపాధ్యాయులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## నూకసానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గౌస్ బాషా

పొదిలి, మేజర్న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పుట్టినరోజు సందర్భంగా జిల్లా టిడిపి కార్యాలయంలో జిల్లా టిఎన్ఎస్ ప్రధాన కార్యదర్శి పప్పు గౌస్ శాలువా కప్పి, బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు తదితరులు పాల్గొన్నారు





## వరద బాధితులకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చేయూత

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలు సంభవించడంతో ఎంతో మంది నిరాశ్రులయ్యారు. ఈ నేపథ్యంలో విజయవాడ వరద బాధితులకు సహాయం చేయు నిమిత్తం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మండ్రు ప్రవీణ్ కుమార్ సామజిక బాధ్యతతో తను విద్య అభ్యసిస్తున్న జెమ్స్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ విద్యార్థులుతో కలసి విరాళాల ద్వారా చెకరించిన 8500 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి కొరకు శ్రీకాకుళం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్‌కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించి సామాజిక బాధ్యతతో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మండ్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు వలన ఇబ్బది పడుతున్నవారికి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ విపత్కర పరిస్థితులలో బాధితులకు అండగా ఉండడానికి తమ వంతు బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.



## కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్ న్యూస్: నగర పంచాయితీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాసులు ను మంగళవారం మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ గాలి ముట్టి నరసింహారావు, టిడిపి యువ నాయకులు షేక్ మొహమ్మద్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర పంచాయతీలోని పలు సమస్యలను వారి దృష్టి తీసుకొచ్చి పరిష్కారమయ్యే విధంగా కృషి చెయ్యాలని కోరారు.

## పత్తిలో గులాబీ రంగు పురుగు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

దొనకొండ, మేజర్‌న్యూస్: పత్తిలో గులాబి రంగు పురుగు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్ వరప్రసాద్‌లు రైతులకు సూచించారు. మండలంలోని ఆరవల్లిపాడు వద్దిపాడు గ్రామాల్లో క్షేత్ర సందర్శనలో భాగంగా పత్తి పంటను మంగళవారం పరిశీలించారు. గతవారం పడిన వర్షాలకి పత్తి పంట ఆరోగ్యంగా ఉందని పూత మొగ్గ చిన్నచిన్న కాయలు ఏర్పడుతున్నాయని ఈ దశలో గులాబి రంగు పురుగు సోకి నష్టపరిచే అవకాశం ఉందని పురుగు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు పురుగు ఉధృతిని తెలుసుకునేందుకు ఎకరాకు 10 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం రైతులకు సలహాలు, సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది ధనరాజ్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

# క్విస్‌లో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మండలంలోని వెంగముక్కపాలెం నందు గల క్విస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవంపై అవగాహనా సదస్సు నిర్వహించారని కళాశాల ఫౌండర్ చైర్మన్ డా.సూర్య కల్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా శ్రీగాయత్రీ తెలియజేశారు. స్టెప్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో క్విస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిధిగా స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 10న జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలను నివారణకోసం ప్రజల్లో అవగాహన కలిగించడానికి 2003వ సంవత్సరం నుండి ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది అని ఆత్మహత్య ఆలోచనా




ధోరణి మానసిక ఆరోగ్యానికి సంబంధించిన తీవ్రమైన విషయం అన్నారు ముఖ్యంగా యువతరానికి, వారు ఒంటరిగా లేరనో భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని 'మన భారతీయ సమాజంలో మానవత్వం, మానవీయ విలువలు పుష్కలంగా ఉన్నాయి' అన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ కౌన్సెలర్ బాలసుబ్రమణ్యం, స్టెప్ సిబ్బంది, సభ్యులు విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనమూర్తి పాల్గొన్నారు.

## కోడిగుంపలలో గణేష్ లడ్డూ వేలం



పామూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని కోడిగుంపల గ్రామంలో శ్రీ సీతారామస్వామి దేవస్థానం మండపంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి మూడు రోజులు పాటు పూజలు నిర్వహించి నిమజ్జనం సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామికి నైవేద్యంగా సమర్పించిన లడ్డును వేలంపాట నిర్వహించారు. లడ్డు వేలం పాటలో గ్రామానికి చెందిన కందుల మహేష్, సౌమ్యరూ. 42116 వేలం పాటపాడి వినాయకుడు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా లడ్డును కైవసం చేసుకున్న కందుల మహేష్ దంపతులను కమిటీ సభ్యులు సత్కరించారు. లడ్డును కైవసం చేసుకున్న మహేష్ మాట్లాడుతూ గణేష్ లడ్డు ప్రసాదాన్ని గ్రామంలోని భక్తులకు ప్రజలకు వితరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## వరద బాధితులకు సహాయం చేయండి :డా.మద్దాళి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః వరదలవల్ల విజయవాడ అతలాకుతలం అయ్యిందని, తమ వంతుగా విరాళాలను అందించి ఆదుకోవడానికి తమ వంతు సహాయం అందించాలని శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మద్దాళి మాధవరావు పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి పట్టణంలోని మెప్మా కార్యాలయంలో శ్రీ అభయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద బాదితులకు సహాయం అందించేందుకు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెప్మా కార్యాలయంలోని ప్రతి మహిళా వరద బాదితుల సహాయార్థం విరాళాలను అందించారు. ఇప్పటికే విద్యానికేతన్ స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి విరాళాలు సేకరించటం జరిగిందన్నారు. పట్టణంలోని ప్రతి ఇంటింటికి తిరిగి మరికొంత విరాళాలను సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామని, సామాజిక సేవలో తమ వంతు పాత్రను ఎప్పుడూ నిర్వహిస్తూనే ఉంటామని డా.మద్దాళి మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సి.ఎం.ఎం.సంపత్, డి.ఇ.ఓ.ఆలూరి చిరంజీవి, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



## గణపతి పూజలో ముక్కు నరసారెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గాయం వారి పల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు నరసారెడ్డి పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం గాయంవారి పల్లి తెలుగుదేశం నాయకుడుగాయం తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, కాటేపల్లి ఆవులయ్య పాల్గొని విగ్నేశ్వర స్వామికి పూజ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ నాగూరు, గంగాధర్, నాలి వెంకటసుబ్బయ్య, బాలయ్య, డీలర్ గంగయ్య, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, గుంటగ శ్రీనివాసరెడ్డి, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకుపాటి నివాసం వద్ద అన్నదానం



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అంకాలమ్మ వీదిలోని ఆకుపాటి రమణయ్య నివాసం వద్ద వెలసి ఉన్న గణేష్ మండపం దగ్గర గణేష్ ఉత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. విగ్నేశ్వర మండపానికి రూ.50116 అందజేశారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని బుడ్డాయిపల్లి అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్.పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. కేంద్రంలోని పోషక పదార్థాలు, కార్యకర్తలు తయారు చేసిన పోషక పదార్థాలతో లోగోను ప్రదర్శించి వాటిలో ఉండే మూలకాలు, విటమిన్లు,



కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రోటీన్లుగురించి వాటి ఆవశ్యకతను గూర్చి తల్లులు, గర్భిణీలు, కిషోర్ బాలికలు పిల్లలకు, పెద్దలకు అవగాహన కల్పించారు. ప్రీస్కూల్ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపి పూర్వ ప్రాథమిక విద్యను పొందాలన్నారు. గ్రామంలో పోషకాహార ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కుమారి, బాలనాగమ్మ, ఝాన్సీ రాణి, ఆశా వర్కర్ కే.జయమ్మ, హెల్పర్లు సుమతి, వెంకటలక్ష్మి, గ్రామంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.



## గణేశుని కి మారం పూజలు

### – రూ.36 వేలు వినాయకుని లడ్డు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని ఏకలవ్య యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏకలవ్య నగర్ నందు ఏర్పాటు చేసిన వినాయకుని మంటపంలో ఏర్పాటు చేసిన గణేశునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఎయంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి గణేశునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. పూజ కార్యక్రమాలను వేదపండితుడు డా.మద్దాళి మాధవరావు భక్తి శ్రద్దలతో సాంప్రదాయ బద్దంగా చేపట్టారు. గణేశుని ఆశీస్సులు పొందేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎయంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి, వేదపండితుడు డా.మద్దాళి మాధవరావును ఏకలవ్యయూత్ ఫోర్స్ కమిటీ బృందం ఘనగా సన్మానించారు.

**– రూ.36 వేలు వినాయకుని లడ్డు..**

ఏకలవ్యయూత్ ఫోర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశుని లడ్డును వేలం పాటలో భక్తుడు దేవరకొండ బాలు రూ.36,500 లకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకులు పేరం శ్రీనివాసరావు, కోటా రాములు, బడే దశరథరెడ్డి, వినాయక విగ్రహ కమిటి బృందం దేవరకొండ పెద్ద అంజయ్య, దేవరకొండ నాగయ్య, దేవరకొండ సుబ్బారావు, దుర్గయ్య, పేరం హనుమంతరావు, పేరం హరీష్, దేవకొండ నాగరాజు, దేవరకొండ తిరుపతయ్య, పేరం అంజయ్య, పాలపర్తి నాగరాజు, దేవరకొండ అనిల్ మరియు ఏకలవ్య యూత్‌ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.14,67,749లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం హుండీ ఆదాయం 14,67,749 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజునరసింహబాబు తెలిపారు. మంగళవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారి జి.సత్యనారాయణ పర్యవేక్షణలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ సమక్షంలో హుండీ లెక్కింపు జరిగినది. ఈ సందర్భంగా రెండునెలల పదిహేడు రోజులుకుగాను ప్రధాన హుండీ ద్వారా 13,89,526 అన్నదానం హుండీ ద్వారా 78,223 రూపాయలు కలిపి మొత్తం 14,67,749 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం నిర్వహణ

గిద్దలూరు, మేనేజర్ న్యూస్: గిద్దలూరు పట్టణంలోని శర్మ వీధి జువ్విళ్ళ బావి వినాయక స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన గణేష్ ఉత్సవాలలో భాగంగా 4వ రోజు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## మెడికల్ క్యాంప్ నిర్వహించిన డాక్టర్ సాయి చరణ్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని గానుగ పెంట గ్రామం లో గజ్జలకొండ పిహెచ్ సి డాక్టర్ సాయి చరణ్ 104 వాహనం ద్వారా మెడికల్ క్యాంప్ నిర్వహించారు, వాతావరణం లో ఆకస్మిక మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు జ్వరాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని ఇంటి చుట్టూ ఆవరణలో నీరు నిలవకుండా, చెత్తా చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు అనంతరం రోగులను పరీక్షించారు ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ పెద్దన్న, సిహెచ్ ఓ అనంతరావు, ఏ యన్ యం మేరీ హెలన్, ఆశ వర్కర్ లక్ష్మీ పాల్గొన్నారు.



## పంట నమోదు కార్యక్రమం

పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: దోర్నాల మండలం లోని కటాకనిపల్లి గ్రామం లో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ఖరీఫ్ 2024 కు సంబందించిన ఈ పంట నమోదు ఈ నెల 15 వ తేది లోపల రైతులు సాగు చేసిన పంటలను ఈ పంట యాప్ నందు నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వీఆర్ఏ. శ్వేత, గ్రామ సర్వేయర్ రైతులు పాల్గొన్నారు.

### ఘనంగా గణపతి నవరాత్రి మహోత్సవాలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని గణేష్ నగర్‌లో సేవా సమితి ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని గత నాలుగు రోజుల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వర సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం లడ్డు పాట వేలం పాట పెద్దదోర్నాల్లో పురవీధుల్లో భారీగా ఊరేగింపు అనంతరం విమగ్నం కార్యక్రమం జరుగుతుందని విఘ్నేశ్వర స్వామి కమిటీ సభ్యులు తెలియజేశారు. వాడవాడలా వెలసిన గణనాథుడి విగ్రహాల వద్ద జైజై గణేశా జయములివ్వు బొజ్జగణేశా అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.చిన్న పండు, రవిశంకర్, సన్నీ, మాధవ్, చెన్నారెడ్డి, లక్ష్మణ్, నాగేశ్వరరావు, కోటి, రాయల్ గణేష్ భక్తులు విడివిడిగా పాల్గొన్నారు.

# ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే లక్ష్యం

- జాబ్ మేళాకు విశేష స్పందన
- యర్రగొండపాలెంలో మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తాం : ఎరిక్షన్ బాబు





యర్రగొండపాలెం, మేనేజర్ న్యూస్: పట్టణంలోని అంబేద్కర్, జగ్జీవన్ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని అన్నారు. అందుకే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వగానే మొదటి సంతకం మెగా డిఎస్సి మీద చేసారన్నారు. యర్రగొండపాలెంలో కూడా బహుళజాతి కంపెనీలతో నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నిరుద్యోగ అభ్యర్థులు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జిల్లా అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముసికి సాగర్ నీరు తక్షణమే విడుదల చేయాలి



కొండేపి, మేజర్‌న్యూస్ : వర్షాలు లేక, వరి నారు వేసేందుకు అవకాశం లేక నీళ్ల కోసం ఎదురుచూస్తున్న ముసి పరివాహక ప్రాంత ప్రజలకు తక్షణమే సాగర్ నీరు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు కొండేపిలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిస్తే ఈపాటికి కొండేపి, టంగుటూరు మండలాల్లో సుమారు 1500 ఎకరాల దాకా వరి నాట్లకు రైతులు సిద్ధం అయ్యే వారిని తెలిపారు. సహజ సిద్ధంగా ముసికొచ్చే నీరు రానందున వరి నాట్లకు రైతులు సిద్ధపడలేకపోతున్నారని అన్నారు. ఈ స్థితిలో ముసికి సాగర్ నీరు ఇవ్వడం ద్వారా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముసికి సాగర్ నీరు వదిలితే ముసి పరివాహక ప్రాంతంలోని నాలుగు మండలాలలోని 46 గ్రామాలకు సాగునీరు, తాగునీరు లభించే అవకాశం ఉందని తెలిపారు. తాళ్లూరు మండలంలోని వెలుగు వారి పాలెం, బొద్ది కూరపాడు నుండి చీమకుర్తి కొండేపి టంగుటూరుమండలాల్లో అనేక గ్రామాల ప్రజలకు ఈ నీరు ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో కూడా వర్షాలు కురవక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితుల్లో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పక్షాలు కలిసి చేసిన ఉద్యమ ఫలితంగా ప్రభుత్వాలు కదిలి ముసికి సాగర్ నీరు ఇచ్చిన పరిస్థితి ఉందని గుర్తు చేశారు. నిత్యం ఈ ప్రాంతంలో కరువు సంభవిస్తున్నదని దీనిని గమనంలో ఉంచుకొని ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన ముసికి ఐదు టీఎంసీల సాగర్ నీరు విడుదల చేసే విధంగా నిర్ణయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒకవైపు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు దాదాపు పూర్తిగా నిండిపోయాయని, వందల టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్రం లో భారీ వర్షాలు, వరదలతో జలమయమై ఉండగా ఈ ప్రాంతంలో కనీసం త్రాగునీరుకు కూడా ఇబ్బంది పడటం విచారకరమని ఆయన అన్నారు. తక్షణమే జిల్లాకు చెందిన మంత్రివర్యులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముసికి సాగర్ నీరు విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలూ ఆర్థికంగా అభివృద్ధి



తాళ్లు రు, మేజర్ న్యూస్ : నైపుణ్య అభివృద్ధి మరియు ఔత్సాహిక మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న జన శిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో మండలం. లొని లక్కవరం గ్రామం ఎస్సీ కాలనీలో డ్రెస్ మేకింగ్ శిక్షణ ప్రారంభించబడినది. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సౌజన్యంతో జన శిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జన శిక్షణ సంస్థాన్, ప్రోగ్రాం ఆఫీసర్ కే.శ్యాం సునీల్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో మహిళలు తప్పకుండా ఏదో ఒక వృత్తి శిక్షణ నైపుణ్యం ద్వారా వారు ఎంచుకున్నటువంటి వృత్తి యందు మెలుకుల నేర్చుకొని తద్వారా స్వయం ఉపాధి పొందవచ్చునని ఆయన అన్నారు. దళిత బహుజన రిసోర్స్ రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ జన శిక్షణ సంస్థాన్ మహిళలకు, గృహిణిలకు వివిధ రకాల వృత్తి,విద్య,శిక్షణ కార్యక్రమాల ద్వారా వారిలో నైపుణ్యము లను కల్పించి తద్వారా వారు స్వయం ఉపాధి వైపు పయనించవచ్చునని అన్నారు . ఈ కార్యక్రమంలో లక్కవరం గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి ఎన్. కోమలి మాట్లాడుతూ మహిళలు ఆధునిక కాలంలో ఏదో ఒక వృత్తి విద్య నందు శిక్షణ పొందాలని,ఇలాంటి శిక్షణ ఇచ్చే సంస్థ ల శిక్షణల పొంది వాటిని సక్రమంగా ఉపయోగించుకొని ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక స్వాలంబనవైపు పయనించాలని ఆమె అన్నారు . ఈ కార్యక్రమంలో శిక్షకురాలు టి నాగ లక్ష్మి శిక్షణ పొందుతున్న మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మిరపలో వేరుపురుగు నివారణ చేపట్టాలి

తాళ్లురు, మేజర్ న్యూస్ : మిరప పెరిగే సమయంలో కొన్ని మెళకువలను పాటించి, వే రు పురు గుల ను నివారించాలని మండల వ్యవసాయధికారి బి. ప్ర సాదరావు తెలిపారు కొర్రపాట వారిపాలెం. గ్రామం లో క్షేత్ర పర్యటనలో భాగంగా మిరప నాటు తున్నా రైతులకు వేరు పురుగులు వేళ్ళను, కాండమును నష్టపరుస్తాయని,మిరప నాటిన తరువాత వాట వేళ్ళను, కాండమును తి నడం వలన మొక్కలు. వాడి , ఎండి పోతాయి అని తెలిపారు.నివారణన. కోసం , మా గిన ప శువుల ఎరువును ఉపయోగించాలి, దానితో పాటుగా ఎకరాకు 2 క్వింటాళ్ళు వేప పిండి వేయాలి తెలిపారు.



## మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం మండలం దేశాయిపేట రైతు సేవ కేంద్రం నందు మేలైన యాజమాన్య పద్ధతుల అనుసంధానంతో(గ్యాప్) పొలంబడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా వరి పంట నారువేసిన రైతుల పొలంను సందర్శించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి వరి నారులో ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మాట్లాడడం జరిగింది. ముందుగా వరి విత్తనానికి మోనోక్రోటోఫాస్ లేదా కార్బన్డిజం 2 గ్రా/1 కేజీ సుడోమోనస్ ఫ్లోరి సెన్స 8 గ్రా/1 కేజీ విత్తనానికి విత్తన శుద్ధి చేయడంవలన ముందుగా వచ్చే తెగుళ్ల నుండి నారును రక్షిస్తుందని తెలియజేశారు. నాట్లు వేసేముందు వరి నారు చివర్లను తుంచి నాటుడవలన ఆకు ముడత ,కాండం తొలిచిపురుగు వంటి పురుగుల గ్రుడ్లను నాశనం చేయవచ్చని, అలాగే 5కేజీల యూరియాను, 2 కేజీ ఎస్ఎస్ పి , 2 కేజీల ఎం ఓ పిను వేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ. కాశీ విశ్వనాథ్ గ్రామ వ్యవసాయ సహాయకులు జి . కావ్య,జే.సెరీనా రాజ్,ఎం . సునీల్ నాయక్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.




ఢిల్లీలోని పార్లమెంట్ హాల్‌లో ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ కెసి వేణుగోపాల్ ఆధ్వర్యంలో 'జాతీయ గ్రామీణ త్రాగునీటి (జల జీవన్ మిషన్)' అంశంపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు, కమిటీ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి



# విఘ్నాలు తొలగి రాష్ట్రం అభివృద్ధి చెందాలి

- ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి
- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: వినాయకుడు ఆశీస్సులతో రాష్ట్రానికి పట్టిన విఘ్నాలు అని తొలగి రాష్ట్రం అభివృద్ధి చెందాలని, అభివృద్ధిలో దర్శి నెంబర్ ఒన్ స్థానంలో ఉండాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణం పుట్టబజార్‌లోని 12 వార్డు లోమంగళ వారం. శ్రీనిదానం పాటి అమ్మవారి ఆశీస్సులతో పి.అర్ కన్స్ట్రక్షన్స్, ఫ్రెండ్స్ అధ్వర్యంలో 7వ వార్షికోత్సవం సందర్భంగా వినాయకుడి విగ్రహం వద్ద దర్శి టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్ ,మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి



లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని డాక్టర్ లక్ష్మి అభిప్రా యపడ్డారు. అటు దేవుడి కరుణ ప్రజా సంక్షేమం కో సం పనిచేసే పాలనలో ప్రజల అవసరాలు తీరతా యని అభివృద్ధి సంక్షేమం ఫలాలు ప్రజలకు అందు తాయని ఆమె వివరించారు. తుఫాన్ బాధితులకు అం డగా ఉంటూ దాతృత్వం ప్రదర్శిస్తున్న దర్శి ప్రాంత అన్ని వర్గాలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపా రు.

## జీజీహెచ్‌ను ఇన్ఫెక్షన్స్ ఫ్రీ ఆసుపత్రిగా చేసేలా సిబ్బంది కృషి చేయాలి

**సూపరిండెంట్ డా. దుర్గా దేవి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిజిహెచ్‌ను ఇన్ఫెక్షన్స్ ఫ్రీ ఆసుపత్రిగా చేసేలా అన్ని విభాగాల సిబ్బంది కృషి చేయాలని, ఆ దిశగా ప్రతి అంశంలో పూర్తి అవాహనతో పని చేయాలని జిజిహెచ్ సూపరిండెంట్ డా. దుర్గా దేవి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. ఏడుకొండలరావు ఉద్బోధించారు. ఇన్స్పెక్షన్ కంట్రోల్ ప్రోగ్రామ్ రెండు రోజుల శిక్షణ శిబిరాని ఇరువురు ప్రారంభించారు. డిఎంఈ ఆదేశాల మేరకు డాక్టర్స్ నర్సింగ్, పారామెడికల్ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని డా. కల్యాణి, డా. తిరుమల రావు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డా. దుర్గా దేవి మాట్లాడుతూ ఆసుపత్రి నుంచి సంపూర్ణ ఆరోగ్యంతో పేషంట్ డిశ్చార్జ్ అవ్వా




లని ఈ మేరకు ఇన్ఫెక్షన్ ఫ్రీ ఆసుపత్రి కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ డా ఏడుకొండలరావు మాట్లాడుతూ ఆసుపత్రిలో బెడ్ షీట్ నుంచి నీడిల్ వరకు, అన్ని విషయాలూ జాగర్తలు అవసరం అని, పూర్తి స్థాయిలో శిక్షణ అందరికీ ఉపయోగపడు తుంది అని ఇక్కడ శిక్షణ పొందిన వారు మిగిలిన సిబ్బంది కి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సూపరిండెంట్ డా ప్రభాకరరావు, పలువరు డాక్టర్స్, విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టూడెంట్ రీసెర్చ్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన ఒంగోలు వైద్య కళాశాల విద్యార్థులు




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్టూడెంట్ రీసెర్చ్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన ఏడుగురు ఒంగోలు వైద్య కళా శాల విద్యార్థులను వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. ఏడుకొండల రావు అభినందించారు. ఎన్‌టీ ఆర్ హెల్త్ యూనివర్శిటీ ప్రతి ఏటా ఈ స్కాలర్షిప్ కోసం పేపర్స్‌ను ఆహ్వానిస్తుందన్నారు. ఈ ఏడాది ఏడుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. మధుమేహం, సైకాలజీ, సర్జరీ లాంటి విభాగాల్లో వీరు ఎంపిక అయ్యారు. రెండు నెలల పాటు వీరు అయా విభాగాల్లో పరిశోధన చేయాల్సి వుంటుంది అన్నారు. ఫీల్డ్‌లో పరిశోధనతో పాటు మందులు, ఇతర అంశాల గురించి కూలంకషంగా అధ్యయనం చేయాల్సి వుంటుంది. విద్యార్థుల కు చదువుతో పాటు పరిశోధన పట్ల ఆసక్తి, వారిలోని సృజనాత్మకతను వెలికతీసేందుకు ఈ స్కాలర్షిప్ ఉపకరిస్తుందన్నారు.

## అరుణ శ్రీ వికలాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో 10000 రూపాయలు విరాళం



రేపల్లే, మేజర్‌న్యూస్: అరుణ శ్రీ వికలాంగుల సేవ సంక్షేమ సంఘం రేపల్లె వారు వరద బాధితుల సహా యార్థం 10,000 రూపాయలు టిడిపి నాయకులు అన గాని శివప్రసాద్ కు మంగళవారం అందచేయడం జరిగిం దని అరుణశ్రీ వికలాంగుల సేవా సంక్షేమ సంఘం అధ్యక్షులు జానంమురళీకృష్ణ ప్రధాన కార్యదర్శి ఆలపాటి మధుసూదన్ రావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణశ్రీ వికలాంగుల సేవా సంక్షేమ సంఘం సభ్యులు మేక ఉమా మహేశ్వరరావు, మస్తాన్ వలి, రంగారావు, గాదే వెం కట కృష్ణారావు, మాస్టారు గోపి, ఎస్ పాములు పాల్గొన్నారు.

## విద్యతో పాటు ప్రజాసేవలో ముందు ఉంటున్న మౌంట్ పోర్ట్

రేపల్లే, మేజర్‌న్యూస్: సమాజ సేవలో ఎప్పుడు ముందు ఉండే మౌంట్ ఫోర్ట్ స్కూల్ రేపల్లె యాజ మాన్యం వారు మరొకసారి తమ సేవాభావన్ని మరొక సారి చాటి చెప్పారు. ఇటీవల వరదల వల్ల నష్టపోయిన భట్టిప్రోలు మండలం పెసరలంక పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు, పరిసర ప్రాంత వాసు లకు మౌంట్ ఫోర్ట్ హై స్కూల్ నందు చదువుతున్న వరద ముంపునకు గురి అయిన విద్యార్థులకు పాఠ శాల తరపున వరద బాధితుల సహాయార్థం నిత్యవ సర సరుకులు, 5కేజీల బియ్యం దుస్తులతో కూడిన కిట్లను అందించడం జరిగింది. అంతేకాక పాఠశాలలో ని పనిచేస్తున్న దిగువ తరగతి వర్కర్స్ కి కూడా ఈ కిట్లనిట ఇవ్వటం



జరిగింది. ఈ సమాజ సేవలో భాగం గా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ వం తు సాయంగా ఒక్కరోజు తమ జీతాన్ని యాజ మాన్యం వారికి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిప ల్ బ్రదర్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ సహృదయతను చాటుకున్నారు.

## బ్రహ్మంగారి కాలనీలో గణపయ్యకు విశేష పూజలు





త్రిపురాంతకం, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని బ్రహ్మం గారి కాలనీలో వినాయక చవితి సందర్భంగా ఆ కాలనీవాసులంతా కలిసి బొజ్జ గణపయ్యకు మూడు రోజులుగా నిత్యం సాంప్రదాయబద్ధంగా నియమాలతో మేలు తాళాలతో వేదమంత్రాలతో ఘనంగా విశేష పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం బ్రహ్మంగారి గుడి పక్కనే ఆదిదేవుడైన విఘ్నేశ్వరుని విగ్రహాలను పట్టు వస్త్రాలను ధరింపజేసి పరిమళ పుష్పాలతో అలంకరించి అరటి పిలకలతో మండపాన్ని ఏర్పాటు చేసి మామిడి ఆకులతో తోరణాలు కట్టిపీఠంపై కూర్చుండ పెట్టారు నిత్యం చిన్నారులైన బాలికలుభక్తి గీతాలతో కోలాటం వేసి భక్తులను ఆనందింపజేశారు. ఈ కార్యక్రమానంతరం మంగళవారం పెద్ద ఎత్తున భక్తులకు స్వామిని దర్శించి వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమం చేశారు.

## సీఐ భీమానాయక్‌ను కలిసిన జనసేన నాయకులు

వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: మంగళవారం వెలిగండ్ల మండల జనసేన పార్టీ నాయకులు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వెలిగండ్ల మండల అధ్యక్షులు తాతపూడి ప్రవీణ్ కుమార్, బొల్లం గురేంద్ర, బాలకృష్ణ, కుమ్మరికుంట నేహిమియా, కుమ్మరికుంట బాబు, మాలకి, బాలు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా బీఈసీలో 57వ ఇంజనీరింగ్ డే వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు 57వ ఇంజనీర్స్ డే వేడుకలు అంగరంగ వైభవం గా జరిగాయి.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా మోటుపల్లి ప్రసన్న కుమార్ (చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ అఫ్, ఇండియా లిమిటెడ్) విచ్చేసారు.జ్యోతి ప్రజ్వలనం, ప్రార్ధనాగీతానంతరం ప్రారంభమైన ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా. షేక్ నజీర్ కళాశాల వార్షిక నివేదిక ను సమర్పించి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యం, సొసైటీ సభ్యుల సంపూర్ణ సహకారంతో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల అనేక ఘన విజయాలను నమోదు చేసుకుందని, సమిష్టి కృషితో భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధిస్తామని అన్నారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన డా. వై.నాయుడమ్మ అవార్డును అందుకుంటుంన్న బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి మోటుపల్లి ప్రసన్నకుమార్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమం కు విచ్చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్



సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో చదివి అత్యున్నత స్థానానికి ఎదిగిన మోటుపల్లి ప్రసన్న కుమార్ లాంటి మహెూన్నతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని, మంచి స్ఫూర్తిని పొందాలన్నారు. విద్యా ప్రదాత, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కీ // శే // ముప్పలనేని శేషగిరిరావు ఆశయ లక్ష్యసాధన మేరకు ప్రతి విద్యార్థికి సృజనాత్మకత, అంకిత భావం, పట్టుదల, లక్ష్య సాధనలో ముందుకు సాగిపోవాలని తెలిపారు. గణిత శాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ కె. వి.ఎల్.యన్. ఆచార్యులు ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రసన్న కుమార్ సాధించిన అనేక విజయాలను, అందుకున్న వివిధ విశిష్ట పురస్కారాలను సవివరంగా వివరించారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ ప్రెసి డెంట్ - 1డి.రా మ మోహన రావు,వైస్ ప్రెసిడెంట్ -2 జి.దిలీప్ కుమా ర్,జాయింట్ సెక్రటరీ కె. హరి పద్మ ప్రసాద్, కోశాధి కారి టి. రామ కృష్ణ, ఈ కార్యక్రమంలో పాల్గొని, ము ఖ్య అతిధిగా మన పూర్వ విద్యార్థి మోటుపల్లి ప్రసన్న కుమార్ రావటం విశేషమన్నారు. ఉత్తమ అధ్యాపకులను సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమ నికి సభా సంచాల కులు గా మహేంద్ర కుమార్, వెం కట రమణా రెడ్డి వ్యవహారించారు. ఈ కార్యక్రమము నకు పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు, విశ్రాంత అధ్యాపకులు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఆత్మీ యం గా పాల్గొని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, ముఖ్యం గా ఆవాజ్ టీం సభ్యులకు కార్యక్రమ కో-ఆర్డినేటర్ డా.ఎస్. రవి కుమార్ తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 'సులభ్ కాంప్లెక్స్' నిర్మాణం ప్రారంభమయ్యేనా....?

- మంత్రి, కలెక్టర్ హామీ ఇచ్చినా రెవెన్యూ, పంచాయతీ అధికారుల కాలయాపన
- వృర్ధాలకు నిలయంగా రెవెన్యూ, పంచాయతీ స్థలం
- సులాబ్ కాంప్లెక్స్ లేక ప్రజల అవస్థలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో సులాబ్ కాంప్లెక్స్ నిర్మాణం ఎప్పుడా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. సులభ్ కాంప్లెక్స్ నిర్మించి మండల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఇటీవల జరిగిన సి.ఎస్.పురం గ్రామపంచాయతీ గ్రామసభలో పలువురు స్థానిక బస్టాండు సమీపంలో రెవెన్యూ పంచాయతీ స్థలం వ్యర్థాలకు నిలయంగా చెత్తాచెదారంతో దుర్వాసన వస్తున్నట్లు ఆస్థలంలో సులాబ్ కాంప్లెక్స్ నిర్మించాలని పలువురు జిల్లాకు చెందిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలాశ్రీబాలవీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా దృష్టికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో తీసుకురాగా వెంటనే మంత్రి, కలెక్టర్ మండల కేంద్రంలో సులాబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి హామీఇచ్చి స్థలాన్ని కేటాయించాలని సంభందిత రెవెన్యూ, పంచాయతీ అధికారులకు ఆదేశాలు ఇచ్చినా స్థలం అప్పగింతపై కాలయాపన చేస్తుండటం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తూ సులాబ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభిస్తారో లేదోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ, రెవెన్యూ పరిధిలోని స్థానిక బస్టాండు సమీపంలో సుమారు 3సెంట్ల పంచాయతీ,రెవెన్యూ స్థలంలో శిథిలావస్థకు చేరినగదిని తొలగించి స్థలాన్ని అప్పగించాలని స్థానిక సర్పంచ్ పంచాయతీ తీర్మానం చేసి పంపినా రెవెన్యూ, పంచాయతీ ఉన్నతాధికారులు కాలయాపన చేయడం గమనార్హం. స్వయానా రాష్ట్రమంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే హామీఇచ్చి అదేశాలు ఇచ్చినా సులాబ్ కాంప్లెక్స్ నిర్మాణం గురించి స్థలాన్ని అప్పగింతపై నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ పలుగ్రామాల నుండి వందలాది మంది మహిళలు ప్రజలు వ్యాపారస్తులు వివిధ పనులపై మండల కేంద్రానికి వస్తుంటారని మరుగుదొడ్లు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రెవెన్యూ, పంచాయతీ స్థలంలో సులాబ్ కాంప్లెక్స్ నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## జిల్లా హాస్పిటల్స్ కోఆర్డినేటర్ శేషును కలిసిన మున్సిపల్ చైర్మన్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా హాస్పిటల్స్ కోఆర్డినేటర్ శేషు కుమార్ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొని ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా చాలా కాలం నుండి ఇన్ పేషెంట్స్‌కు డైట్ ఇవ్వడం లేదని అలాగే వైద్యుల కొరత చాలా ఎక్కువగా ఉందన్నారు. కనిగిరి లాంటి వెనుకబడిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా వైద్యులను త్వరగా నియమిస్తే ప్రభుత్వ ఆసుపత్రి చాలా అభివృద్ధి అవుతుందని ఈ ప్రాంత పేద ప్రజలకు ఆరోగ్యపరంగా మెరుగైన సేవలు అందించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి హాస్పిటల్ సూపరిండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కనిగిరి వైద్యులు వెంకటసుబ్బయ్య, చంద్రేష్, కిరణ్మయి, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేజిబివి పాఠశాలలో పౌషికాహార సదస్సు

తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలం లోని కలుజువ్వాలపాడు కేజీబివి పాఠశాలలో నిర్వహించిన పౌష్టికాహర కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిడిపిఓ సుశీల దేవి విచ్చేసి పౌష్టికాహారం తీసుకోవటం వలన కలిగే ప్రయోజనాలగురించి విద్యార్థులకు తెలిపారు అనంతరం కేజీబివి పాఠశాల ప్రిన్సిపాల్ మారుతిదేవి మాట్లాడుతూ ఆకు కూరలు,తృణదాన్యాలు అంటే రాగులు, సజ్జలు, జొన్నలు మొలకెత్తిన వాటిని తినటం వలన మంచి పౌషాకాహారం లభిస్తుంది అని, బాల్య వివాహాలు చేసుకోవటం వలన కలిగే నష్టాలను తెలియజేసారు అనంతరం తర్లుపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పిల్లలకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## ఐదుగురు పేకాట జూదరులు అరెస్ట్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారివద్ద ఉన్న రూ.2,540లు నగదు, నాలుగు బైక్‌లు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని స్థానిక పట్టణ ఎస్ఐ సైదాబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీ ద్వారా వరద బాధితులకు సహాయం



అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ డిస్ట్రిక్ట్ 3150 అపద్బంధు పథకం ద్వారా వరద బాధితులకు సభ్యుల నుండి వసూలు చేసిన 57000/- మొత్తానికి చెక్కు ను అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ కి అందించారు. ఒక్కొక్క కుటుంబానికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరకుల కిట్స్ ఉచిత పంపిణీ కొరకు,రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ . శరత్ చౌదరి గారి పిలుపు మేరకు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అన్నారు. రోటరీ కార్యదర్శి మురళీ సుధాకరరావు మాట్లాడుతూ కష్టకాలంలో తోటి మానవుడికి సహాయం చేయవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని పేర్కొన్నారు. దివాకరదత్తు మాట్లాడుతూ కనీ వినీ ఎరుగని విపత్తు సంభవించిన సమయంలో బాధితులను ఆదుకొనుటకు ప్రతి ఒక్కరూ సహాయం చేయాలనీ పేర్కొన్నారు. ఆర్థిక సహాయం చేసిన సభ్యులను రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో మలాది శ్రీనివాసరావు, డాక్టర్ ఉబ్బా దేవపాలన, అద్దంకి లేవి ప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, బాచిన పూర్ణ చంద్రరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, అళహరి హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఉద్యమ బాట పట్టిన సిపిఐ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగేంత వరకు ఉద్యమాలు ఆగవు. ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరించాలనే దుష్ట ఆలోచన లు మానుకోవాలని, రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బాపట్ల జిల్లాలోని అద్దంకి ,చీరాల, బాపట్ల పట్టణాల లో ఏఐటియు సి ఆధ్వర్యంలో రాస్తారోకోలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ 1966 నుండి కార్మికులు, విద్యార్థులు, మేధావులు,ప్రజలందరూ అనేక ఉద్యమాల ద్వారా విశాఖ ఉక్కు -ఆంధ్రుల హక్కు అనే నినాదంతో పోరాడి సుమారు 32 మంది అసువులు బాసి సాధించుకున్న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరించాలనే దుష్ట ఆలోచన మానుకోవాలని ఏఐటీయుసీ పిలుపునిచ్చింది. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీకి సొంత గనులు లేకుండా భారతదేశంలో ఉన్న ఇతర ప్రైవేటు వ్యక్తులు గనులకు సొంత గనులు కేటాయించుట జరిగినది. విశాఖ స్టీల్ భారతదేశంలో అతి పెద్దకర్మ గారం కానీ కేంద్ర ప్రభుత్వం ఈ విశాఖ స్టీల్ ని ప్రైవేట్ వ్యక్తులకు ,కారు చౌకగా అమ్మాలని ప్రయత్నం చేస్తుంటే,అక్కడ ఉన్న వేలాదిమంది కార్మికులు గత1400 రోజుల నుండి ఐక్య ఉద్యమం చేస్తున్నారు.ఆనాడు సాధించుకున్న విశాఖ ఉక్కుని నేడు అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ,జనసేన కూటమి ఆంధ్ర ప్రజలకు బాసటగా నిలిచి ఎన్డీఏ ప్రభుత్వం లో ఉన్నందున కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపి విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని ఏఐటీయూసీ కోరుకుంటుంది. భవిష్యత్తులో ఎన్ని ఉద్యమాల కైనా వెనకాడమని విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో సమర్ధవంతంగా నడిచేంత వరకు ఉద్యమాలు కొనసాగుతాయని మాట్లాడటం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యస్ కె కరిముల్లా, బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, కర్లపాలెం మండల అధ్యక్షులు ఎస్ కే జిలాని,ఆటో సంఘ యూనియన్ నాయకులు ఎస్.కె షబ్బీర్, సిమెంట్ వర్కర్స్ ముఠా యూనియన్ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు

కనిగిరి, మేజర్‌న్యూస్: సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, సమస్యలను ఎదుర్కొని జీవించడమే మనిషి కర్తవ్యమని మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కనిగిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్,సమగ్రశిక్ష,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్విహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కష్టాలు, సమస్యలు ఎదురైనప్పుడు ఆత్మ విశ్వాసంతో పోరాడి విజయం సాధించాలన్నారు. ఆత్మహత్యల మూలాలను అన్వేషించాలని అప్పుడే కారణాలు తెలుస్తాయని వాటిని నివారించడానికి వీలు కలుగుతుందని అన్నారు. ఆత్మహత్య ఆలోచనలు సకాలంలో గుర్తించి తగిన తోడ్పాటు కౌన్సిలింగ్ చేయిస్తే వాటి బారిన పడటం తప్పుతుందని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల ఎంఈఓ రామిరెడ్డి, ఎమ్.ఎస్.ఆర్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి, ఎస్ఈఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ కరాటే మాస్టర్ రాజేష్, ఎస్ఈఐఎఫ్ జిల్లా అడ్వైజర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతిసాగు వ్యవసాయ విధానం పరిశీలన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రైతు సాధికార సమస్త ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజరు సుభాషిణి ఆధ్వర్యంలో చీమకుర్తి మండలంలోని ఇలపావులూరు గ్రామంలో గుజరాత్ నుంచి ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించడం జరిగింది. పులి రామాజంజనేయులు పొలంలో వివిధ రకాల పంటలను వేయటం జరిగింది. అందులో మొక్కజొన్న, కంది, బెండ, గోరుచిక్కుడు, పొద్దు తిరుగుడు, మహా గని, ఉసిరి, మామిడి ఒక ఎకరంలో 21 రకాల పంటలు వేయటం జరిగింది. ఆ మోడల్ పంటలను



చూసి వారి అనుభవాలను తెలుసుకోవటం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాధ ఒక ఎకరం విస్తీర్ణంలో 30 రకాల విత్తనాలతో సాగు చేస్తున్న పంటలను పరిశీలించటం జరిగింది. అదే విధంగా ప్రకృతి వ్యవసాయ విదానాన్ని, సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించటం జరిగింది. వారితో మాట్లాడి రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా మెంటర్స్ మరియు ఫార్మ సైంటిస్ట్‌లతో మాట్లాడి ప్రకృతి వ్యవసాయం ద్వారా వారు పండిస్తున్న వినూత్నమైన మోడల్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చర్ శ్రీనివాసరావు, హుమయూన్, ఏ.డి.ఏ.రమేష్, చీమకుర్తి మండల వ్యవసాయాదికారి భాస్కర్, విఏఏ సాయి కృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొనటం జరిగింది.

## ఎమ్మెల్యే ఆనందబాబు జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీమంత్రి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు జన్మదినాన్ని పురస్కరిం చుకుని మండలంలోని బలిజేపల్లి గ్రామంలో తెలు గుదేశం పార్టీ ఆధ్వర్యంలోమంగళవార విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.అంతకుముందు కేక్ కట్ చేసి ఆనంద్ బాబు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన సేవలను పార్టీ నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దొప్పలపూడి సుధాకర్, మాజీ ఎంపిటీసీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు,పరిశ సాంబశివరావు,పార్టీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ పేదలకు అన్నదానం



సంతనూగులపాడు, మేజర్‌న్యూస్: సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్ర మంలో భాగ ంగా గ్రంధి వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక మంగళ వారం అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్ర మంలో సుమారు 220 మంది అన్నప్రసా దాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయ ణస్వామి చౌదరి, సెక్రటరీ చివుకుల రామ్ గోపాల్, జాయింట్ సెక్రటరీ కంక ణంపాటి వెంకటేశ్వర్లు, అధ్యక్షురాలు షేక్ హసీనా బేగం, వేమా కవిత, చలువాది చంద్రావతి, వేమా నాగరాజు పాల్గొన్నారు.

## ఒంగోలు జూనియర్ ఛాంబర్ కార్యక్రమాలు అభినందనీయం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు జూనియర్ ఛాంబర్ వారోత్సవాలు కాపు కళ్యాణ మంటపంలో తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. అజయ్ ఘనంగా ప్రారంభించారు. ముందుగా వివిధ రంగాల్లో సేవ చేసిన వయో వృద్ధులను, 49 సంవత్సరాలు క్రితం ఒంగోలు జూనియర్ ఛాంబర్ ప్రారంభించిన పెద్దలను సన్మానించారు. అవ్వతాతలతో ఆటా పాటా కార్యక్రమాన్ని త్రోవగుంటలో కాకతీయ వృద్ధాశ్రమంలో రిటైర్డు డిప్యూటీ తహశీల్దార్ ఎస్ డీ. ఇస్మాయిల్ ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు, 70 సంవత్సరాలు దాటిన వృద్ధులు ఉత్సాహంగా తమ ప్రతిభను కనబరిచారు. గెలుపొందిన వారికి జూనియర్ ఛాంబర్ అధ్యక్షులు కె. వరుణ్, వారోత్సవాల చైర్మన్ శబరీ నాయర్ బహుమతులు పంచారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ జేసిఐ సేవాకార్యక్రమాలు, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, యువతకి విద్యార్థుల అభివృద్ధికి చాలా ఉపయోగ పడే విధంగా ఉన్నాయి. ఈ కార్యమంలో అతిథులు సరస్వతి విద్యాసంస్థలు అధినేత, ఏవి రమణారెడ్డి, జూనియర్ ఛాంబర్ జాతీయ పూర్వ అధ్యక్షులు పిపిపి నయనాల రామకృష్ణ, విజేతా రమణ, బొమ్మల శ్రీను, ఎం. శేఖర్ బాబు, కసిబిసి నాగేశ్వర రావు, జూనియర్ ఛాంబర్ వారోత్సవాల కార్యదర్శి సాత్విక్ రాజ్, కో చైర్మన్స్ కె. శివకోటి రెడ్డి, గంధవల్ల బాలకృష్ణ, ట్రెజరర్ నరేంద్ర, జేసివీక్ కో ఆర్డినేటర్స్ వి. రవీంద్ర, ఏ. బ్రహ్మయ్య, సోమినేని సురేష్, నంద కుమార్, ఇంకా పలువురు పూర్వ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఒంగోలు ఆర్టీసీ డిపో ఎదురుగా ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు, ఇన్సాఫ్ ఆవాజ్, రైతు సంఘాల సమన్వయ కమిటీ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాకుఏ ఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ధర్నాను ఉద్దేశించి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశాఖ ఉక్కును కారు చౌకగా ప్రైవేట్ వారికి కట్టపెట్టేందుకు కృతనిచ్చేయంతో కేంద్ర ప్రభుత్వం అడుగేస్తుందన్నారు. ఫ్యాక్టరీకి కావలసిన ముడిసరకు అందకుండా చేసినందున ఫ్యాక్టరీలో మూడు ఫర్నేస్ బదులు ఒక్క ఫర్నిస్ మాత్రమే పనిచేస్తున్నందున రోజుకు సుమారు 15 కోట్ల రూపాయలు నష్టం వస్తుందని ఈ రకంగా సాలీనా 5400 కోట్లు అప్పు చూపించి మూసి వేయ చూస్తున్నాదని తెలిపారు. రైతు సంఘం నాయకులు చుండూరి రంగారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏకైక పెద్ద పరిశ్రమ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవమన్నారు. సిఐటియు అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ఇచ్చిన హామీల మేరకు ఉక్కు ఫ్యాక్టరీని కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర తెలుగుదేశం ప్రభుత్వానిదే అన్నారు. ఏఐఎఫ్టియు నాయకులు ఎంఎస్ సాయి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన దురాలోచన మానుకొని ఫ్యాక్టరీని సెయిల్‌లో విలీనం చేసినంత వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్టియు మోహన్, ఏఐటియుసి జిల్లా నాయ కులు ఎస్‌డి సర్దార్, రైతు సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు. పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు. రైతు సంఘం నాయకులు. వీరారెడ్డి, ముఠా కార్మిక సంఘం నాయ కులు శుబాన్ నాయుడు, వెంకటేశ్వర్లు, ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ నాయకుడు హనుమంతరావు, మారుతి పాల్గొన్నారు.

# దేవుడు ఎక్కడో లేడు మనలోనే ఉన్నాడు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దేవుడు ఎక్కడో లేడు మనలోనే ఒకరిగా వస్తాడు, మనం ఒకరు ఒకరు సహాయం చేసుకుని కష్టాల్లో ఉన్నవారికి ఒకరికి ఒకరు తోడు ఉండాలని రేపల్లె మౌంట్ ఫోర్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ అన్నారు. భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామంలో వరద బాధితులకు మౌంట్ ఫోర్ట్ స్కూల్ ఆధ్వర్యంలో సహకారం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రేమ కలిగి కష్టాల్లో ఉన్న వారి కొరకు సహాయం చేసుకోవాలని మాకు చేతనైన సహాయం ఏదో కొద్దిగా సముద్రంలో ఒక నీటి బుడగల సహాయం అందిస్తున్నామని మేము అందించే సహాయం మీకు కొంతవరకు ఉపశమ నం కలిగిస్తుందని,ఈ కృష్ణా నది వరదల వల్ల జరిగిన నష్టం తీవ్ర నష్టమని మాకు చేతనైన సహాయం చేశామని ఇంకా ముందు ఏదైనా అవకాశం ఉంటే చేస్తామని కిరణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణనాథుని నిమజ్జనాలు జరగాలి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగ సందర్భంగా గణనాథుని ఊరేగింపులు, నిమజ్జనాలు ప్రశాంత వాతావరణ0లోనిర్వహించుకోవాలని మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య తెలిపారు. మద్దిపాడు మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో మూడవరోజు మంగళవారం ఆఖరి రోజు కావడంతో శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా పలు గ్రామాల్లో ఆయన పర్యటించి నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని అన్నారు. ఈ సందర్భంగా ఆయన దొడ్డవరం, గుండ్లా పల్లి, తెల్లబాడు, మల్లవరం, ఇనమనమెల్లూరు గ్రామాల్లో వినాయక విగ్రహాలను సందర్శించి నిర్వాహకులు ఊరేగింపులు నిమజ్జనాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు.

# దెబ్బతిన్న వాణిజ్య పైరులను పరిశీలించిన సీపీఐ బృందం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కృష్ణానది వరదల కారణంగా లంక గ్రామాలలో వాణిజ్య పంటలను కోల్పోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం భట్టిప్రోలు మండలంలోని పెదపులివర్రు, చింతమోటు గ్రామాలలో వరద ముంపుకు గురై దెబ్బతిన్న పంటలను సిపిఐ బృందం పరిశీలించింది.అనంతరం నాగాంజనేయులు,బాలాజీలు మాట్లాడుతూ లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టిపండించిన పంటలు చేతికి వస్తున్న తరుణంలో వచ్చిన వరదలు పంటలను తుడిచిపెట్టుకు పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధిత ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయక కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.అదే రీతిలో పంటలను నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని, గ్రామాని యూనిట్ గా పంటల భీమా పథకాని అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు విష్ణుమొలకల శ్రీనివాసరావు, వి. శ్రీనివాసరావు,రైతులు కొసరాజు సతీష్, కొమ్మినేని శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేమూరులో జరిగే సమీక్షలో పాల్గొనాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు,వరద ముంపుకు గురైన మరియు వాణిజ్య పంట లను లను పరిశీలించేందుకు కేంద్ర బృందం సభ్యులు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరు విచ్చేయ నున్నట్లు ట్రైనీ జాయింట్ కలెక్టర్,ప్రత్యేక అధికారి బి పావని తెలిపారు. మంగళవారం భట్టిప్రోలు మండల రెవెన్యూ కార్యాల యంలో తహసిల్దార్ అధ్యక్షతన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెసి పావని మాట్లాడు తూ వేమూరు కళ్యాణమండపంలో బుధవారం ఉద యం ఎనిమిది గంటలకు కేంద్ర బృందం అధ్యక్షతన నియోజకవర్గస్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.బృందం దెబ్బతిన్న పంటలను, గృహాలకు జరిగిన నష్టాన్ని వారు పరిశీలి స్తారన్నారు. అందుకు తగిన విధంగా రికార్డులు, ఫోటోలతో సహా ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని ఆమె తెలిపారు. సమావేశంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,వీఆర్వోలు, తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మద్దిపాడులో ప్రధాన రహదారులైనటువంటి జూనియర్ కళాశాలకు, అదేవిధంగా గ్రామంలోకి వెళ్లే దారులు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల మయంగా మారాయి. గుంతల రోడ్డులలో నడవడానికి, వాహనాలు తిప్పటానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారు. ఇది గమనించిన గ్రామ సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో రహదారుల మరమ్మతులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. గుంతలను జెసిబి సహాయంతో పూడ్చి లోతట్టు ప్రాంతాలకు మేరకు కోసం గ్రావెల్ ఉపయోగిస్తామని తెలిపారు.

## కాలనీల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆదేశాలతో 29వ డివిజన్‌లో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు కాలనీలో పర్యటించారు. వార్డు మౌళిక సదుపాయాల కల్పన కార్యదర్శి చుండూరి సరోజినీ దేవి, వల్లెపు నాగలక్ష్మి, వార్డు పట్టణ ప్రణాళిక, నియంత్రణ కార్యదర్శి లక్ష్మీ శరణ్య, పావని వార్డు పారిశుధ్యం, పర్యావరణ కార్యదర్శి చుండి కృష్ణ కుమార్, లక్ష్మి ప్రసన్న డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు గుంజి విజయలక్ష్మి, డీలక్స్ మస్తాన్, సయ్యద్ రబ్బాని, సరస్వతి, షాహిన అందరూ కలిసి రాజా పానగల్ రోడ్డు 11, 12 లైన్లలో తిరిగి సమస్యలను గుర్తించి, స్థానిక ప్రజలతో మాట్లాడారు. ప్రజలు లేవనెత్తిన సమస్యలను నోట్ చేసుకున్నారు. త్వరలో ప్రతీ ఒక్క సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి తెలియజేశారు.